ప్రశాంతంగా 10వ తరగతి పరీక్షలు

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : మండలంలో అక్కుపల్లి, నగరంపల్లి, గోవిందపురం, పాతటెక్కలిలో నిర్వహించిన 10వ తరగతి పరీక్షల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్.ఐ సి.హెచ్.రామారావు బందోబస్తు ఏర్పాట్లు చేశారు. ఆయనతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళిని దాటొద్దు

జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి బి. సుబ్బారావు

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : ఎన్నికల నియమా వళిని ఎవరూ దాటొద్దని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి బి. సుబ్బారావు ఎక్సైజ్ శాఖ సిబ్బందిని ఆదేశించారు. సోమవారం ఎచ్చెర్ల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కార్యాలయం వద్ద ఎక్సైజ్ శాఖ సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి పై ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినందున సిబ్బందికి పలు సూచనలు జారీ చేయడమైనది. బి-12 ఫార్మ్ ఇవ్వడ మైనదని, ఇందులో ఎంత తయారు అవుతున్నది జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారికి, ఎన్నికల కమీషన్ కు అందజేయడం జరుతుందని చెప్పారు. బార్లు వద్ద షాపులోపల, బయట రాజకీయ నాయకులు ఫొటోలు ఉండరాదన్నారు. షాపుల వద్ద సిసి కెమేరాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు పుస్తకాలు అన్ని అప్ డేట్ గా ఉండాలని, షాపులు ఉదయం 11 నుండి రాత్రి 10 వరకు తెరచి ఉండాలన్నారు. ఒక వ్యక్తికి మూడు బాటిళ్లు వరకు మాత్రమే అనుమతించాలని చెప్పారు. ఎవరైనా ఒక వ్యక్తి మూడు మూడు బాటిళ్లు చొప్పున తీసుకువెళ్లినా ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. బార్ యజమానులు ఎన్నికల కోడ్ ఉల్లంఘించినా కఠిన చర్యలు ఉంటామన్నారు. జిల్లాలో ఎక్కడైనా ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించినచో కంట్రోల్ రూంకు ఫోన్ చేయవచ్చన్నారు. జిల్లా ఎక్సైజ్ శాఖ కంట్రోల్ రూం నంబర్ 7989343418. బెల్ట్ షాపులు ఉండరాదని చెప్పారు. అనధికారికంగా షాపులు ఉండరాదన్నారు. షాపుల్లో పని చేసే సిబ్బంది రాజకీయ నాయకులతోను, పార్టీ సమావేశాలకు హాజరు కారాదన్నారు. కూపన్ వ్యవస్థ లేదని చెప్పారు. ఎవరొచ్చినా మూడు బాటిళ్లు ఇవ్వొచ్చొని తెలిపారు. ఎస్.ఐ., సి.ఐ.లు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. 193 షాపుల్లో రాజకీయ పార్టీల నాయకులు ఫొటోలు, ఫ్లెక్సీలు లేవని సర్టిఫికేట్ లు అందజేయాలని ఆదేశించారు. శాఖ నుండి 44 పోలీసులు, ఎస్ఐలు 5, సిఐలు 2 ఒక ఎఇఎస్ ఒక ఇఎస్ఐ ఎన్నికల విధులు నిర్వ హిస్తున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో సిఐలు శ్రీకాకుళం యూనిట్ కె. లక్ష్మి, పలాస డివిజన్ ఐ. ఇందుమతి, ఎస్.ఐ.లు పి. రాజగోపాల్, వివివిఎస్ఎన్ మూర్తి, ఎ. రాజ్యలక్ష్మి, ఎం. వేణు, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో పది పరీక్షలు

కలెక్టర్ డా. మనజీర్ జీలాని సమూన్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : జిల్లాలో సజావుగా పదవ తరగతి పరీక్షలు జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జీలాని సమూన్ అన్నారు. పదవ తరగతి పరీక్షల సందర్భంగా సోమవారం శ్రీకాకుళం అరసవిల్లి రోడ్డులో గల కేశవరెడ్డి స్కూల్ లో నిర్వహిస్తున్న 10 తరగతి పరీక్షా కేంద్రాన్ని స్వయంగా పరిశీలించి నిర్వహణ ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతీ పరీక్ష కేంద్రంలో మౌలిక సదుపాయాలతో పాటు వేసవి దృష్ట్యా విద్యార్థినీ విద్యార్థులకు తాగునీరు సదుపాయం ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. ప్రశ్నపత్రాలు భద్రత, పరీక్ష కేంద్రాల వద్ద గట్టి బందోబస్తును ఏర్పాటు చేసినట్లు చెప్పారు. దూర ప్రాంతాల నుండి పరీక్షా కేంద్రాలకు హాజరయ్యే విద్యార్థులు సకాలంలో చేరి, తిరిగి పరీక్షల అనంతరం వారి ప్రాంతాలకు చేరుకునేలా ఏ.పి.ఎస్.ఆర్.టి.సి బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ పర్యటనలో చీఫ్ సూపరెంట్ టి.నారాయణ మూర్తి, శాఖాపరమైన అధికారి దయానంద కుమార్ హాజరయ్యారు.

సింగల్ డోనర్ ప్లేట్లెట్స్ (ఎస్.డి.పి) పరికరం ప్రారంభం

- ఎస్.డి.పి దానానికి అపోహాలు వద్దు
- ఐ.ఆర్.సి చైర్మన్ పి. జగన్ మోహన్ రావు

విశాలాంధ్ర - అరసవల్లి : ఇండియన్ రెడ్ క్రాస్ శ్రీకాకుళం శాఖ ఆధ్వర్యంలో సింగల్ డోనర్ ప్లేట్లెట్స్ పరికరం ప్రారంభించామని రెడ్ క్రాస్ చైర్మన్ పి.జగన్ మోహన్ రావు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్.డి.పి పరికరం ప్రారంభించి మాట్లాడుతూ ఆరోగ్యవంతులై 55 బరువుతో ఉండి, 13 శాతం హిమోగ్లోబిన్ ఉండే ప్రతీ ఒక్కరూ, రక్తదానం చెయ్యవచ్చని, అపోహల వీడి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మన రక్తదానంతో రక్త కొరతను అధిగమిద్దామన్నారు. వాతావరణ మార్పులతో డెంగ్యూ, మలేరియా జ్వరాల బారిన పడి ప్రాణాలను పోగొట్టు కుంటు న్నారని, ఇందులో పసి పిల్లలు నుండి పెద్దలు వరకు ఉండటం బాధాకరమని, వీటి బారిన పడిన వ్యక్తులకు ప్లేటిలెట్స్ సంఖ్య తగ్గుతూ ప్రాణాలు పోతున్నాయన్నారు. ఈ రోజు జేమ్స్ వైద్యశాలలో అత్యవసరంగా బి పాజిటివ్ ప్లేటిలెట్స్ అవసరం కాగా పాలకొండ, అంపిలికి చెందిన ఏ.శంకర్‌రావు తన ఎస్.డి.పిని దానం చేసి నిండుప్రాణాన్ని కాపాడారని, చిన్నవాడైనా ముందుకు వచ్చి అందరిలో స్ఫూర్తి నింపారని అందకు నా అభినందనలని అన్నారు. అలాగే దాతలకు రక్త దానంపై అవగాహన కల్పిస్తున్న సామాజిక సేవకులు ఉర్లం. శివతేజ, శ్రీ ధర్మ శాస్త్ర సన్నిధానం ట్రస్ట్ వైస్ ప్రెసిడెంట్ పాలకొండ ప్రశాంత్, మదర్స్ లవ్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ సుప్రజ రౌత్, రెడ్ క్రాస్ సభ్యులు నంది ఉమా శంకర్, పవన్ కుమార్ లకు నా ప్రత్యేక అబినందనాలన్నారు. ఇందులో భాగంగా వక్తలు మాట్లాడుతూ అపోహాలు వీడి స్వచ్ఛందంగా ఎస్.డి.పి ని దానం చెయ్యాలని, రక్తదానంతో ఆరోగ్యం పదిలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ బ్లడ్ బ్యాంకు మేనేజర్ కొంతం సునీల్, మదర్స్ లవ్ ఫౌండర్ సుప్రజ రౌత్, సామాజిక సేవకులు ఉర్లం. శివతేజ, రెడ్ క్రాస్ వైద్యులు డా. జీఆర్. శ్రీకాంత్, ఆయిషా బేగం, గుణాకర్, అనంతపల్లి నర్సింగరావు, ప్రతినిధులు బి.సతీష్, సభ్యులు నంది. ఉమా శంకర్, పవన్ కుమార్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ టీడీపీ విజయం కోసం పనిచేయాలి

ఎమ్మెల్యే అశోక్ సతీమణి నీలోత్పల

విశాలాంధ్ర - కవిటి : ప్రతి ఒక్కరు తెదేపా విజయం కోసం పని చేయాలని ప్రజల సానుభూతి పొంది వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గెలవడానికి కొంత మంది నాయకులు చెప్పే మాటలు వినకుండా ప్రజలు విజ్ఞతతో వ్యవహరించి ఎన్నికల్లో ఓట్లు వేయాలని ఎమ్మెల్యే బెందాలం అశోక్ సతీమణి నీలోత్పల అన్నారు. ఈ మేరకు సోమవారం జగతి గ్రామంలో టిడిపి నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్ళి వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేయాలన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అవలంభిస్తున్న వేదింపుదల వల్ల పారి శ్రామిక వేత్తలు,పొరుగు రాష్ట్రాలకు తరలివెళుతున్నారని, అందుకు జగన్ మోహన్ రెడ్డి పాలనకు స్వస్తి పలకాలని వివరించారు.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అధికారాన్ని చేపడితేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు. రాష్ట్ర భవిష్యత్తు దృష్ట్యా తెలుగుదేశం, భాజపా, జనసేన ఉమ్మడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రజలు సహకరించాలని, అభివృద్ధి, సంక్షేమ పథకాల కోసం తెలుగు దేశం, జనసేన, బిజెపి కూటమితో మనమంతా రానున్న ఎన్నికలలో ఎమ్మెల్యేగా బెందాలం అశోక్, ఎంపీగా కింజరాపు రామ్మోహన్ నాయుడుకు, ముఖ్య మంత్రిగా నారా చంద్రబాబు నాయుడును అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. సుమారు ఐదేళ్ళ జగన్ పాలనలో అన్నివర్గాల వారు ఇబ్బందులు ఎదు ర్కొంటు న్నారని బీసీలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. అందుకే టీడీపీ, జనసేన, బిజెపి ప్రభుత్వం ఏర్పాటు కాగానే బీసీలకు రక్షణ చట్టాన్ని తీసుకొస్తామని మన నాయకులు హామీని ఇచ్చారని వారు గుర్తుచేశారు. గ్రామంలో సమస్యలు తిష్టవేసి కూర్చున్నా పట్టించుకోని పరిస్థితులలో స్థానిక వైకాపా నాయకులు ఉన్నారని ఆరోపించారు.స్థానిక వైకాపా నాయకుల ఆగడాలు ఎక్కువయ్యాయని నియోజకవర్గ ప్రజలంతా జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు : ఆర్ఓ నవీన్

విశాలాంధ్ర - ఆమదాలవలస : ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో స్వేచ్ఛాయుత వాతా వరణంలో పారదర్శ కంగా ఎన్నికలు నిర్వహించేందుకు రాజకీయ పార్టీ ప్రతినిధులు అధికారులు అంతా సహ కరించాలని ఆముదాలవలస ఎన్నికల రిట ర్నింగ్ అధికారి ఎం.నవీన్ అన్నారు. సోమ వారం తాసిల్దార్ కార్యాలయంలో విలేక రులతో మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియ మావళి అమలులో ఉన్నందున రాజకీయ పార్టీలకు చెందిన బ్యానర్లు, పోస్టర్లు, హోర్డిం గులు, ఫ్లెక్సీలు తొలగిస్తు న్నామన్నారు. ఎన్ని కల కోడ్ నేపథ్యంలో రాజకీయ పార్టీలు నాయకులు వారికి ఉండే సందేహాలను తీర్చుకోవటానికి దరఖాస్తు చేసుకోవాల న్నారు. అలాగే ఆముదాలవలస నియో జకవర్గం పరిధిలో 259 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని ఇందుకు సంబంధించి ఎన్నికల ఏర్పాట్లు పూర్తి చేసామన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నమని తెలి పారు. 85 ఏళ్ల నిండిన వారు బయటకు రాలేని వారు ఫిజికల్లీ హ్యాండీక్యాప్ట్ ఉన్న వారికి ఏప్రిల్ 22లోగా దరఖాస్తు చేసుకుంటే హోమ్ ఓటింగ్ కల్పించ నున్నామని ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఎటువంటి సందేహాలు ఉన్న ఫిర్యాదు చేయాలన్న సువిధ యాప్ను ఏర్పాటు చేశామని అందు లో వివరాల నమోదు చేయాలన్నారు. సువి ధ యాప్ ద్వారా ఆన్లైన్ నామినేషన్ వేయవ చ్చని వివరించారు. దీనిపై ఎటువంటి సందే హాలు ఉన్న ఏఆర్వోలను సంప్రదించా లని తెలిపారు. ర్యాలీలు సమావేశాలు ఇతర ప్రచార మాధ్యమాల ద్వారా అభ్యర్థులు ప్రచారం చేయాలనుకున్నప్పుడు ముందుగా దరఖాస్తు చేయాలని పరిమిషన్ లభించిన తరువాతే ఆయా కార్యక్రమాలు నిర్వహించా లన్నారు. ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ప్రతి ఒక్క ఓటర్ స్వేచ్ఛ యుత వాతావరణంలో వారి ఓటు హక్కు వినియో గించుకోవాలని పిలుపునిచ్చారు. 1950 హెల్ప్ లైన్ ద్వారా గాని 18004256625 టోల్ ఫ్రీ నెంబర్ కు గాని సందేహాలను నివృ త్తికి సమాచారం ఇవ్వాలన్నారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని 90323 18 521 ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలి అన్నారు. జిల్లా కేంద్రంలో కూడా కంట్రోల్ రూమ్లు ఉన్నాయని వివరించారు. ఆయనతోపాటు ఏఆర్వోలు గోపాల్ ఎం పాల్కిరణ్ కే రమేష్ బాబు ఎం రామారావు ఎన్నికల డిటి మురళీధర్ నాయకులు ఉన్నారు.

ఇసకలపాలెం యువకునికి బంగారు పతకం

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట మండలం తీర గ్రామమైన ఇసకల పాలెంకు చెందిన పొట్టి కిరణ్‌కుమార్ థాయ్‌లాండ్‌లో జరిగిన 6వ ఇంటర్నేషనల్ థాయ్ మార్షల్ ఆర్ట్స్ గేమ్స్‌లో బంగారు పతకం సాధించినట్లు తెలిపారు. ఉపాధిరీత్యా కిరణ్‌కుమార్ తండ్రి పొట్టి నాగేశ్వరరావు అండమాన్ దీవుల్లో ఉంటూ అక్కడ అభ్యుదయ మత్స్య పారిశ్రామిక వాడబలిజ సేవాసంఘం అధ్యక్షునిగా కొనసాగుతున్నారు. మత్స్యకార కుటుంబంలో జన్మించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్న లక్ష్యంతో కరాటే మాస్టర్ సెల్వం వద్ద శిక్షణ పొంది ప్రయోజకుడయ్యాడు. థాయ్‌లాండ్‌లో జరిగిన మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో పాల్గొని బంగారు పతకం సాధించడం పట్ల స్థానిక టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మత్స్యకార ఐక్యవేదిక ప్రతినిధి సూరాడ చంద్రమోహన్, బైపల్లి హేమరాజు తదితరులు కిరణ్‌ను అభినందించారు.

ఎన్నికల విధులకు మాజీ సైనికులు పేర్లు నమోదు చేసుకోవాలి

ఎస్పీ జి.ఆర్.రాధిక

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : సార్వత్రిక ఎన్నికల విధులు నిర్వర్తించుటకు మాజీ సైనిక ఉద్యోగస్తులు స్వతహాగా ముందుకు రావాలని జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక పిలుపు నిచ్చారు. ఈ మేరకు సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా సైనిక బోర్డులో సభ్యత్వం ఉన్న మాజీ సైనిక ఉద్యోగస్తులతో జిల్లా ఎస్పీ ఎన్నికల విధులపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికలు షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో రాష్ట్రంలో మే 13 తారీఖున సార్వత్రిక ఎన్నికలు జరుగును. ఇందులో భాగంగా జిల్లాలో 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్నికల బందోబస్తు విధులు నిర్వర్తించేందుకు ఆసక్తిగల, ఉత్సాహవంతులైన 60ఏళ్ల లోపు మాజీ సైనికులు స్వతహాగా వ్యక్తిగత వివరాలతో ఈ నెల 25తేదీ లోపల జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయంలో పేర్లను నమోదు చేసుకోవాలని ఎస్పీ తెలిపారు. ఆరోగ్యంగా, శారీరకంగా దృఢంగా ఉంటు, ఎటువంటి క్రిమినల్ కేసులు లేని క్రమశిక్షణ కలిగిన మాజీ సైనికులను ఎన్నికల విధులకు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.రాజకీయ పార్టీలకు అతీతంగా ఎన్నికలు విధులు పారదర్శకంగా నిర్వర్తించాలన్నారు.రెండు రోజులు పాటు పోలింగ్ కేంద్రాల వద్ద క్యూ లైన్ క్రమబద్ధకరణ విధులు నిర్వర్తించవలసి ఉంటుందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ డా. ప్రేమ కాజల్, జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఎ.శైలజ,ఎస్బి డిఎస్పీ త్రినాథ రావు, జిల్లా మాజీ సైనికుల సమాఖ్య అధ్యక్షుడు పూర్ణ చంద్ర, పి ఈశ్వర రావు, మాజీ సైనిక ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా వెంకటరమణ

అభినందనలు తెలిపిన బార్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎన్ని సూర్యారావు

విశాలాంధ్ర - అరసవల్లి : ఫోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా జిల్లా బార్ అసోసియేషన్ మెంబరు లోలుగు వెంకటరమణ నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈయన దివంగత సీనియర్ న్యాయవాది ఎస్వివి భాస్కరరావు వద్ద జూనియర్‌గా ప్రాక్టిస్ చేశారు. ఈయన పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులు కావడం పట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు, న్యాయశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ ఎన్ని సూర్యారావు, బీసీ అడ్వకేట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఆగూరు ఉమామహేశ్వరరావు, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బెజ్జిపురం ఫల్గుణరావు, ప్రధాన కార్యదర్శి చౌదర లక్ష్మణరావు, సీనియర్ న్యాయవాది సనపల హరి, ఖస్పా ప్రతాప్‌చంద్రతో పాటు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

టీడీపీ నుండి వైసీపీలోకి పలువురు చేరిక

విశాలాంధ్ర - కవిటి : మండలంలోని జిల్లా పరిషత్ చైర్పర్సన్, ఇచ్చాపురం నియోజకవర్గ సమన్వయ కర్త, ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ నివాసం బల్లిపుటుగలో కంచిలి మండలం గొల్ల కంచిలి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కరగాన నీలయ్య, కరగాన లోకేష్, కరగాన రాకేష్, కరగాన మక్కాయ తో పాటు పలువురు నాయకులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. పార్టీలో చేరిన వారికి జిల్లా పరిషత్ చైర్పర్సన్, నియోజకవర్గ ఇన్చార్జ్ పిరియా విజయ,మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ వైసిపి కండువాలను వేసి పార్టీలోకి ఆహ్వానించారు. జగన్మోహన్ రెడ్డి సుపరిపాలన సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్న విధానం నచ్చి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి తో పాటు పలువురు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్లపై కేసు నమోదు

విశాలాంధ్ర - జలుమూరు/సారవకోట : పేకాటరాయుళ్లపై కేసు నమోదు మండలంలోని జమచక్రం సత్రం గ్రామాల్లో జరుగుతున్న జాతరలో భాగంగా.. పేకాట శిబిరాలు నిర్వహిస్తున్న వారిపై కేసు నమోదు చేసినట్లు సారవకోట ఎస్సై జి.అప్పారావు ఆదివారం తెలిపారు. జాతరలో భాగంగా ఆదివారం రాత్రి పేకాట శిబిరాన్ని నిర్వ హిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడి చేశామన్నారు. నలుగురిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశామని వివరించారు.

ఓటుతోనే సమాజం మార్పు

విశాలాంధ్ర - పోలాకి : సమాజం పటిష్ట నిర్మాణంకు ఓటుతోనే సాధ్యం అవుతుందని వెలుగు పథకం అధికారి రాజారావు అన్నారు. సోమవారం ఈదులవలస గ్రామంలో ఘనంగా స్వయం శక్తి సంఘాలతో ర్యాలీ చేపట్టారు. ఓటు విలువ ఆవశ్యకత పై గ్రామంలో ర్యాలీతో ప్రజలను చైతన్యం చేపట్టారు. ఓటు వజ్రాయుధంతో సమానమని సమాజం నిర్మాణంకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో క్లస్టర్ కోఆర్డినేటర్ వి శాంతకుమారి వివో ఏ ముద్దాడ తాతమ్మ పలువురు మహిళలు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందాలి : హెచ్ఎం రత్నమాల

విశాలాంధ్ర - నరసన్నపేట : పాఠశాలలకు పరిమితమైన విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించే అవకాశం ఎన్.ఎస్.ఎస్ ద్వారా లభ్యమవుతుందని సత్యవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రధానో పాధ్యాయురాలు, బి.వకుల రత్నమాల అన్నారు. సోమవారం మండలంలో సత్య వరం గ్రామంలో ఎల్.వి.ఆర్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో మొదటి రోజు ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక శిక్షణా శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా బి.వకుల రత్నమాల, ఎల్.ఎల్లమ్మ హాజరయ్యారు. అనంతరం వారిరువురు మాట్లాడుతూ ఎన్.ఎస్.ఎస్ శిబిరాలు తరచుగా గ్రామాల్లో నిర్వహించటం వలన విద్యార్థుల్లో నైతిక విలువలు, సమాజ సేవ పట్ల అవగాహన ఎర్పడుతుందని అన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్, ఎం.ప్రసాదరావు మాట్లాడుతూ ఎన్.ఎస్.ఎస్ క్యాంపుల ద్వారా విద్యార్థుల్లో వక్తిత్వ వికాసం పెరుగుతుందని, విద్యార్థులందరూ కలిసి, మెలసి పనిచేయటం వలన విద్యార్థుల్లో ఐకమత్యం ఏర్పడుతుందని తెలిపారు. అంతకు ముందు కళాశాల విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించి, కోవిడ్-19పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏడి, జి.వి.జగన్నాధరావు, పివో, పాగోటి మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

జై భారత్ నేషనల్ పార్టీలో పలువురి చేరిక

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : శ్రీకాకుళం జిల్లా నుంచి జై భారత్ నేషనల్ పార్టీలో పలు సంఘాల ప్రతినిధులు చేరారు. ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు వి వి లక్ష్మి నారాయణ వారిని పార్టీలోకి ఆహ్వానించారు. సోమవారం విశాఖ పట్నంలోని పార్టీ ప్రాంతీయ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. పలాస నియోజకవర్గం నుంచి బద్రి సీతమ్మ యాదవ్, ఆమదాలవలస నియోజకవర్గం నుంచి బురిడి గౌరి శంకర్ తమ మద్దతుదారులతో పార్టీ ఉత్తరాంధ్ర కన్వీనర్ జై దేవ్ ఇంజరాపు, పార్టీ అధికార ప్రతినిధి, లీగల్ సెల్ కన్వీనర్, చౌదరి లక్ష్మణరావు, శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గం కన్వీనర్, ఇప్పిలి సీతారాజు సమక్షంలో వీరు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ వైఎస్సార్సీపీ, టీడీపీ ఇతర పార్టీల నుంచి జై భారత్ పార్టీలో చేరెందుకు చాలా మంది నేతలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికల పర్వం

విశాలాంధ్ర - టెక్కలి : శ్రీకాకుళం జిల్లా కాంగ్రెస్ పార్టీలో మన ఇంటికి రండి పిలుపుకు స్పందిస్తూ చేరికల పర్వం కొనసాగుతుంది. మాజీ పీసీసీ అధ్యక్షులు, కాంగ్రెస్ నేత, మజ్జి తులసీదాస్ కుమారుడు మజ్జి త్రినాధబాబు తాజాగా నేడు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఇప్పటికే పిసిసి చీఫ్ షర్మిలారెడ్డిని కలిసి వచ్చిన త్రినాథ్ బాబును శ్రీకాకుళం డిసిసి అధ్యక్షులు డాక్టర్ పేడాడ పరమేశ్వర రావు కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. టెక్కలి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు డాక్టర్ పేడాడ పరమేశ్వర రావు మాట్లాడుతూ మజ్జి త్రినాధ బాబు కాంగ్రెస్ పార్టీ ద్వారా ప్రజా సేవ చేయాలను కోవడాన్ని తాము స్వాగతిస్తున్నామన్నారు. పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధానిగా, పిసిసి అధినేత షర్మిలారెడ్డిని ముఖ్యమంత్రిగా చేసేందుకు కలిసికట్టుగా పనిచేస్తున్న కాంగ్రెస్ కుటుంబానికి సహకరిస్తూ మజ్జి త్రినాధ బాబు ముందుకు నడవాలని ఆయన కోరారు. క్రమశిక్షణ గల సైనికునిగా పార్టీ అభివృద్ధికి అంకితభావంతో, చిత్తశుద్ధితో కృషి చేస్తానని, డీసీసీ ఆదేశాల మేరకు స్థానిక నాయకత్వంతో కలసి పనిచేస్తానని ఈ సందర్భంగా త్రినాధ బాబు స్పష్టం చేశారు. పార్టీ అధినాయకత్వం ఏ బాధ్యతలు అప్పగిస్తే వాటిని నిర్వహిస్తానన్నారు. త్రినాధ బాబును కాంగ్రెస్ పార్టీలో చేర్పించడంలో కీలక పాత్ర పోషించిన పలాస కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రముఖ సర్జన్ డాక్టర్ దువ్వాడ జగదీశ్వరరావు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతి జగన్ పరిపాలనతోనే సాధ్యం

విశాలాంధ్ర - మందస : పేదల అభ్యున్నతి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి పరిపాలనతోనే సాధ్యమని ఎంపిపి డొక్కరి దానయ్య అన్నారు. సోమ వారం మూలిపాడు పంచా యతీలో ఎన్నికల ప్రచారం ప్రారం భించారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి ముఖ్య మంత్రి పరిపాలన కొనసాగిస్తు న్నారన్నారు. రానున్న ఎన్నికల్లో మంత్రి అప్పలరాజును పలాస నియోజకవర్గం శాసనసభ అభ్యర్థిగా మరోమారు గెలిపించి జగన్‌కు కానుక ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి సీర ప్రసాద్, బాడ జగన్నయకులు, సర్పంచ్ గుసరి వెంకటరావు, తెలుకుల దుమ్మురులు పాల్గొన్నారు.

అడ్డగోలుగా ఆంధ్ర రాష్ట్రాన్ని విభజించిన పాపం కాంగ్రెస్ దే : బండారు జై ప్రతాప్ కుమార్

విశాలాంధ్ర - పొందూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అడ్డగోలుగా విభజించి రాజధాని లేని రాష్ట్రంగా తయారుచేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే నని వైయస్సార్సీపి వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు జై ప్రతా ప్ కుమార్ అన్నారు. విశాఖ పట్నం స్టీల్ ప్లాంట్ " న్యాయ సాధన సభ "లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఏపీ రాజధానిపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోని స్టీల్ ప్లాంట్ పై రాష్ట్ర ప్రభు త్వానికి ఏ సంబంధం లేకపోయి నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించడం ఆలోచన లేనివారు చేసే పని అని తెలిపారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కాపాడాలని ప్రతీ పార్లమెంటు సమా వేశాల్లో వైఎస్ఆర్సిపి ఎంపీలు కేంద్రాన్ని కోరారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలను ఓట్లు అడిగే హక్కు కాంగ్రెస్ పార్టీ కోల్పోయిందని, అటు వంటి పార్టీ నేడు రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించే ముందు ఆత్మవిమర్శ చేసుకోవడం మంచిదని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో వైయస్సార్సీపి విజయం ఖాయమని, దేశం నలుమూలల నుంచి ఎంతమంది దిగివచ్చినా జగన్ మోహన్ రెడ్డిని ఓడించలేరని హెచ్చ రించారు. కనీస మౌలిక సదు పాయాలు లేని ప్రాంతానికి అమ రావతిని పేరు పెట్టి రాజధాని అంటే సరిపోతుందా బస్టాండ్, రైల్వే స్టేషన్, ఎయిర్పోర్ట్, పారిశ్రామిక కేంద్రంగా, పర్యాటక కేంద్రంగా, ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో, కూడిన విశాఖపట్నం రాజధానిగా ప్రకటిస్తే దాన్ని కూడా మీ నీచమైన రాజకీయాలతో న్యాయ స్థానాలను ఆశ్రయించి మంచి జరగనీయ కుండా అభివృద్ధి, జరగ నీయ కుండా ఉత్తరాంధ్ర ప్రజల భవిష్యత్తును పట్టించు కోకుండా, ఆంధ్ర రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేసిన జగన్మోహన్ రెడ్డి పైన, ఆంధ్ర ప్రజల మీద అక్కస్సుతో రాజ ధానికి ఆటంక పరుస్తున్నటు వంటి అన్ని పార్టీలు రేపు జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పి మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా చేసుకోవడం విశాఖ రాజధానిగా పరిపాలన చేసి తీరడం ఖాయమని జై ప్రతాప్ కుమార్ అన్నారు.

స్టీల్ ప్లాంట్ డిక్లరేషన్ బహిరంగ సభ విజయవంతం

విశాలాంధ్ర - రణస్థలం : విశాఖ ఉక్కు నగరం తృష్ణ గ్రౌండ్‌లో శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఏపీసీసీ అధ్యక్షురాలు వై ఎస్ షర్మిలా రెడ్డి, ఎందరో ప్రముఖ నాయకులు పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ స్టీల్ ప్లాంట్ డిక్లరేషన్ బహిరంగ సభ విజయవంతం అయిందని ఎచ్చెర్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొత్తకోట్ల సింహాద్రి నాయుడు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సభ విజయవంతం కావడంలో ముఖ్య పాత్ర వహించిన పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్చార్జి పి.రాకేష్ రెడ్డి, నాతో పాటు తరలివచ్చిన ఎచ్చెర్ల నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపడం జరుగుతుందన్నారు.

పరీక్షా కేంద్రాలు పరిశీలించిన ఎస్పీ

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : సోమవారం నుంచి జరగుతున్న ఎస్ఎస్‌సీ పబ్లిక్ పరీక్షలు సజావుగా, ఎటువంటి అవకతవకలు జరగకుండా పరీక్షా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన భద్రత ఏర్పాట్లను స్వయంగా జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక పర్యవేక్షించారు. ఈ క్రమంలో జిల్లా ఎస్పి శ్రీకాకుళం పట్టణంలో భాష్యం,గితంజాలి పాఠశాలలను సందర్శించి, భద్రత ఏర్పాట్లను పరిశీలించి విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసేందుకు అప్రమత్తంగా ఉండాలని, ఏటువంటి ఇబ్బందులు లేకుండా పటిష్ఠ బందోబస్తు చర్యలు తీసుకోవాలని, పరీక్షలు పూర్తయ్య అనంతరం విద్యార్థులకు ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా తీసుకోవాలని పలు అంశాలపై పోలీస్ అధికారులకు,సిబ్బందికి ఎస్పి గారు సూచనలు చేశారు.

మట్టి ట్రాక్టర్లు అడ్డగింత

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : బెండి గ్రామం మీదుగా తరలిస్తున్న మట్టి ట్రాక్టర్లను సోమవారం గ్రామస్తులు అడ్డుకున్నారు. రైతుల పొలం నుండి మట్టిని ఇటుక బట్టీల కోసం యజమానులు గత కొద్ది రోజులు గాక తరలిస్తున్నారు. బెండి గ్రామం వద్ద రోడ్డు అసంపూర్తిగా నిలిచి పోయింది. మట్టి ట్రాక్టర్లు వెళ్తున్నప్పుడు దుమ్ము, ధూళి భారీగా ఇళ్లలోకి వస్తుందని స్థానికులు ఎప్పటి నుండో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దుమ్ము, ధూళి వలన ఆరోగ్య సమస్యలకు గురవుతున్నామని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత యజమానులు మట్టి తరలింపులో తగిన జాగ్రత్తలు తీసుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు. దుమ్ము, ధూళి రేగకుండా ట్యాంకర్ ద్వారా నీటిని రోడ్డు పై చిలకరించి స్థానికులకు యజమాన్యం హామీ ఇవ్వడంతో స్థానికులు ఆందోళన విరమించారు.

వీఎల్‌టి ప్రధాన సమస్యగా ఉంది

- వీఎల్‌టీ లాగిన్ అయ్యేలా చూడాలి
- జిల్లాలో ఒకే అసోసియేషన్ ఉంటే మంచిది
- రాష్ట్ర ఎల్‌టీపీ అసోసియేషన్ ప్రతినిధులకు వివరించిన జిల్లా ఎల్‌టీపీలు

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : వేకెండ్ ల్యాండ్ ట్యాక్స్ చెల్లించడం ప్రధాన సమస్య ఉందని, వీఎల్‌టీ లాగిన్‌లో అయ్యేలా చూడాలని జిల్లాలోని ఎల్‌టీపీలు అందరూ వెల్ఫేర్ అసోసియేషన్ లైసెన్స్‌డ్ టెక్నికల్ పర్సన్స్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్‌కుమార్, ఛైర్మన్ మురళీకష్ణలను కోరారు. లైసెన్స్‌డ్ టెక్నికల్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కెఎన్ ఎస్‌వీ ప్రసాద్ (హారికా ప్రసాద్) అధ్యక్షతన హారికా కనస్ట్రక్షన్స్ కార్యాలయంలో డబ్ల్యుఎల్‌టీపీ రాష్ట్ర అసోసియేషన్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నగరంలోని ఎల్‌టీపీలందరూ హాజరై రాష్ట్ర అసోసియేషన్ ప్రతినిధుల దష్టికి తమ సమస్యలను తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీఎల్‌టీ చెల్లింపులు సరిగ్గా జరగక సమయం వధా అవ్వడంతో పాటు అనధికార సమస్యలు ఎదురవుతున్నాయని వారి దష్టికి తెచ్చారు. వీఎల్‌టీలు లాగిన్‌లో అయ్యేలా చూడాలని కోరగా దానికి రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్‌కుమార్‌స్పందిస్తూ ఇది ప్రస్తుతం ప్రాసెస్‌లో ఉందని త్వరలోనే లాగిన్ అయ్యేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే లాగిన్ లో ఆర్‌టీజీఎస్‌కు సమయం ఉండడం లేదని ఎన్నాళ్లయినా అలాగే ఉండిపోతోందని, కనీస సమయం పెట్టాలని ఎల్‌టీపీలు రాష్ట్ర అసోసియేషన్ దష్టికి తెచ్చారు. దీనిపై కూడా పరిశీలిస్తామని అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. అదే విధంగా టీడీఆర్ బాండ్లు ఫేక్‌గా ఉంటున్నాయని, దీని వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని మన అసోసియేషన్ తరపున పరిష్కారం ఉంటే చూపాలని కోరినట్టు వివరించారు. శ్రీకాకుళం జిల్లాలో రెండు అసోసియేషన్లు ఉండడం వల్ల అనేక ఇబ్బందులు కలుగుతున్నాయని ఒకే అసోసియేషన్ ఏర్పాటయ్యేలా చూడాలని రాష్ట్ర ప్రతినిధులకు ఎల్‌టీపీలు ఏకగ్రీవంగా కోరారు. దీనిపై రాష్ట్ర ప్రతినిధులు స్పందిస్తూ రెండు అసోసియేషన్లతో చర్చించి త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ ట్రెజరర్ హిదయ తుల్లా, గౌరవాధ్యక్షులు కె వెంకటేష్, సెక్రటరీ వాండ్రంగి శ్రీనివాస్, ట్రెజరర్ జి శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ 1 బి సత్యన్నారాయణ, వైస్ ప్రెసిడెంట్ 2 మహంతి శ్రీనివాసరావు, ఎల్‌టీపీలు కామేశ్వరరావు, హరీష్, చిటికెన చంద్రమౌళి, సీహెచ్ వీరభద్రం, బాకి సురేష్, బూర్లె శ్రీనివాసరావు, కె రామకష్ణ, డి శశికాంత్, ఈశ్వరరావు, సూర్య, రాహుల్, కిరణ్ పాల్గొన్నారు.

ప్రియాగ్రహారంలో కబడ్డీ ఓపెన్ టోర్నమెంట్

విశాలాంధ్ర - పోలాకి : డోలో పౌర్ణమి మహోత్సవం సందర్భంగా ప్రియాగ్రహారంలో కబడ్డీ ఓపెన్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు గ్రామ యువకులు తెలిపారు. సోమవారం వారు విశాలాంధ్రతో మాట్లాడారు. ఆసక్తి గల జట్లు ఈనెల 21వ తేదీ గురువారం లోగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని వారు తెలిపారు. ఈనెల 23వ తేదీ నుండి 25వ తేదీ వరకు జరుగు మ్యాచ్ లు సాయంత్రం నాలుగు గంటల నుండి 9 గంటల వరకు జరుగు మ్యాచ్ లలో గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతి 7వేల రూపాయలు ద్వితీయ బహుమతి 5000 రూపాయలు ఇవ్వగా 3,4వ స్థానంలో గెలుపొందిన ఒక్కొక్క జట్టుకు రు.2500 నగదు పారితోషకం ఇస్తున్నట్లు నిర్వాహకులు శాంతా రావు సంతోష్ తెలిపారు. ఆసక్తిగల జట్లు 9701174120, 9550793839, 8367394583, 8106277459, 6309171721ఈ నెంబర్లను సంప్రదించాలని వారు కోరారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ఈ మండలం, నౌపడ పోలిస్టేశన్ పరిదిలో కల, పెద్దమర్రిపాడు వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వజ్ర కొత్తూరు మండలం దేవనల్తాడ గ్రామానికి చెందిన తెరిపిల్లి లోకనాథం (33) అనే యువకుడు మృతి చెందాడు. నౌపడ పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, లోకనాథం చిన్న మర్రిపాడు లో జరుగుతున్న ఎల్లమ్మ జాతరకు బైక్ పై వెళుతున్నారు. జాతర నుంచి వస్తున్న అదే గ్రామానికి చెందిన ఆటో పెద్ద మర్రిపాడు చెరువు వద్ద ఉన్న రోడ్డు మలుపులో ఎదురెదురుగా వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో తలకు గాయమైంది . సమాచారం అందుకున్న నౌపడ పోలీసులు క్షతగాత్రుని టెక్కలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే లోకనాథం మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతుడు దేవనల్తాడ సర్పంచ్ తేరిపిల్లి వరదరాజు చిన్న సోదరుడు. దీంతో దేవునల్తాడ గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఘటనపై నౌపడ ఎస్సై కిషోర్ వర్మ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సేవా దృక్పదాన్ని అలవర్చుకోవాలి

ఎస్.ఐ బి.అనిల్‌కుమార్

విశాలాంధ్ర - మందస : ఎన్ఎస్ఎస్ సభ్యులు సేవా దృక్పదాన్ని అలవర్చుకోవాలని ఎస్.ఐ బి.అనిల్‌కుమార్ అన్నారు. సోమవారం హరిపురం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఎచ్చెర్ల సౌజన్యంలో శాతవాహన ఇంటర్ మరియు డిగ్రీ కళాశాలల ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో చిన్నకేశపురం, బంజీరికేశపురంలో నిర్వహించిన జాతీయ సేవా పథకం ప్రత్యేక సేవా శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ అనిల్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే సేవా దృక్పదాన్ని అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో శాతవాహన కళాశాల ఎ.వో బి.శివ, డిగ్రీ, ఇంటర్ కళాశాలల ప్రిన్సిపాల్‌లు ఎం.భాస్కరరావు, బి.దుదిష్టినాయుడు, ఉపాధ్యాయులు ఎం.హరిక్రిష్ణ, ఎం.కృష్ణారావు, ఎం.రమణమూర్తి, వివేకానంద్‌లు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడిపై ప్రత్యేక దృష్టి సారించాలి

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామాలు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంపీపీ ప్రతినిధి ఉప్పరపల్లి ఉదయ్ కుమార్ అన్నారు. సోమవారం ఎంపీపీ కార్యాలయంలో ఎంపీడీవో డిక్కల తిరుమలరావుతో సమీక్ష చేసారు. మండలంలో ఉంద్రకుడియా గ్రామంలో తాగునీటి ఇబ్బందులు అధికంగా ఉన్నాయని అన్నారు. గ్రామంలో 500 అడుగుల లోతుకు వెళ్లినా బోరు పడిన పరిస్థితులు లేవన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా తాగునీరు ట్రయల్ రన్ జరుగుతుంది అన్నారు. ఇంటింటికి జలజీవన్ మిషన్ ద్వారా తాగునీరు అందించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇది ట్రయల్ రన్ లో ఉన్నందున కేవలం వాడుకల కోసం మాత్రమే ఆ నీటిని వినియోగించుకోవాలని సూచించారు. జలజీవన్ మిషన్ ద్వారా అందించే తాగునీరు పూర్తిస్థాయిలో వినియోగంలోకి వచ్చే వరకు ట్యాంక్ ల ద్వారా తాగునీరు సరఫరా చేయడానికి అవకాశాలను పరిశీలించాలని సూచించారు. వేసవిలో ఏ గ్రామంలోనూ తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఎంపీడీవో కు సూచనలు చేశారు. ఎంపీడీవో తో పాటు సిబ్బంది లావణ్య కుమార్ ఉన్నారు.

మరోసారి జగనన్న సీఎం కావాలని ప్రజలు కోరుతున్నారు

వైసీపీ ఎంపీ అభ్యర్థి తిలక్

విశాలాంధ్ర - కొత్తూరు : వైసీపీ ప్రభుత్వం మరో సారి అధికారంలోకి రావాలని జగన్మోహన్ రెడ్డి సీఎం కావాలని రాష్ట్రం లో ప్రజలు కోరుతున్నారు అని శ్రీకాకుళం వైసీపీ ఎంపీ అభ్యర్థి పేడా డ తిలక్ అన్నారు. సోమవారం కొత్తూరు లో ఒక కళ్యాణ్ మండపంలో గ్రామాల బూత్ కన్వీనర్లు సమావేశం అనంతరం స్థానిక మీడియా తో ఆయన మాట్లాడారు గడిచిన ఐదెల్లు వైసీపీ పాలన లో ప్రతీ ఒక్క కుటుంబానికి మేలు జరిగింది అని అన్నారు. రైతులకు పెద్దయెత్తున వ్యవసాయ సాహాయా న్ని అందించారు విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు జరిగాయి అమ్మ వడి, చేయూత వల్ల మహిళ ల బ్రతుకులో సీఎం జగన్ మోహన్ రెడ్డి వెలుగులు నింపారు అని అన్నారు. కులం, మతం, పార్టీలతో సంబంధం లేకుండా సంక్షేమ ఫలాలు అర్హులకు అందుచే ఘనత వైసీపీ పాలనా అని అన్నారు అంతకముందు గ్రామా ల బూత్ స్థాయి వైసీపీ కన్వీనర్ ల సమావేశం లో వైసీపీ ఎంపీ అభ్యర్థి పి.తిలక్, ఎమ్మెల్యే అబర్థి రెడ్డిశాంతిలు మాట్లాడుతూ కొన్ని సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కమిటీ అధ్యక్షులు సారిపిల్లి ప్రసాద్ రావు , పియేసియేస్ చైర్మన్ చుంతాడ సూర్యనారాయణ వైసీపీ జిల్లా కమిటీ కార్యదర్శి భూర్లే శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర - కవిటి : ఎండ తీవ్రత ఉక్కపోత అధికంగా ఉండడంతో బొరివంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10 వ తరగతి పరీక్ష కేంద్రం వద్ద పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు బొరివంక గ్రామ యూత్ సభ్యులు సుమారు 350 మంది విద్యార్థులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. పరీక్షలు పూర్తయ్యే రోజు వరకు విద్యార్థులకు మజ్జిగ పంపిణీ చేపడతామని నిర్వాహకులు తెలిపారు. సోమవారం మజ్జిగ పంపిణీకి ఆర్థిక సహాయాన్ని అందజేసిన బృందావన్ కి గ్రామ యూత్ సభ్యులు అభినందనలు తెలిపారు.

ప్రశాంతంగా ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

విశాలాంధ్ర - పోలాకి : ప్రభుత్వం నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. సోమవారం నుండి జరుగుతున్న పరీక్షలకు మండలం నుండి 924 మంది విద్యార్థులు హాజరైనట్టు ఎంఈఓ శ్రీనివాస్ నాయక్ తెలిపారు. కోడూరు ప్రియాగ్రహారం పోలాకి బాలికల పాఠశాల, పోలాకి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఈదులవలస మోడల్ స్కూల్ లలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జరుగుతున్న పరీక్ష కేంద్రంలో వైద్య సిబ్బంది సేవలందిస్తున్నారు.

కోడ్ నేపథ్యంలో లైసెన్సు తుపాకీలు స్వాధీనం

జిల్లా ఎన్నికల అధికారి మనజీర్ జిలాని సమూన్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున లైసెన్స్ ఉన్న తుపాకులను వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో డిపాజిట్ చేయించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్ తెలిపారు. జిల్లా కలెక్టర్, ఎస్.పి జి.ఆర్. రాధికలతో కూడిన స్క్రీనింగ్ కమిటీ సోమవారం సమావేశమై లైసెన్స్ కలిగిన ఆయుధాల పై సమీక్షించారు. బ్యాంక్ లలో పని చేసే సెక్యూరిటీ గార్డులు, ఏటీఎం కేంద్రాలకు డబ్బులు తీసుకువెళ్లే సెక్యూరిటీ ఏజెన్సీలు, క్రీడా ఈవెంట్ లు నిమిత్తం తప్ప మిగతా వ్యక్తులు తమ ఆయుధాలు డిపాజిట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వాటిని డిపాజిట్ చేయక పోయినా, అక్రమంగా కలిగి ఉన్న వారిపై ఎలక్షన్ కమిషన్ ఆదేశానుసారం తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 254 లైసెన్సులకు గాను వివిధ రకాల 273 తుపాకులు ఉన్నాయని వాటిలో బ్యాంకు సెక్యూరిటీ గార్డుల వద్ద 47, క్యాష్ మేనేజ్మెంట్ సర్వీసెస్ వద్ద ఉన్న 28 తుపాకులకు మినహాయింపు ఇచ్చామని తెలిపారు. మిగిలిన ప్రైవేటు వ్యక్తుల వద్ద ఉన్న అన్ని తుపాకీలు స్థానిక పోలీస్ స్టేషన్ల ద్వారా నిబంధనల ప్రకారం జిల్లా ఎస్పీకి డిపాజిట్ చేశారని కలెక్టర్ తెలిపారు.

సోంపేటలో సూపర్ సిక్స్

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట పట్టణంలో సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ సూపర్ సిక్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు. బి.ఎస్.కాలనీ, గాంధీనగర్, నేతాజీనగర్ కాలనీలో సూపర్‌సిక్స్ ప్రచారం చేపట్టారు. ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలెండర్లు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, విద్యా ర్థులకు 15 వేల రూపాయలు చొప్పున చెల్లింపు, ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయల సహాయం, ప్రతి రైతుకు ఏటా 20వేలరూపాయల ఆర్థిక సహాయం, నిరుద్యోగ యువతకు 3వేల రూపాయల భృతి మొదలైన హామీలతో కూడిన ప్రచారాన్ని తెలుగుదేశం పార్టీ తరపున నిర్వహించారు. ఓటర్ల నుంచి సానుకూల స్పందన లభించిందని అన్నారు. ఇచ్ఛాపురంలో టీడీపీ మళ్లీ గెలుపు ఖాయమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ, బిజెపి, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

విలేకరి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ రామారావు

విశాలాంధ్ర - కవిటి : మండలంలోని ప్రగడపుట్టుగ గ్రామానికి చెందిన ప్రముఖ దినపత్రికలో విధులు చేపడుతున్న విలేఖరి పూడి శ్రీహరి సోదరుడు పూడి శ్రీకృష్ణ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందాడు. విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్సీ నర్తు రామా రావు ఆయన సతీమణి మాజీ ఎంపీపీ నర్తు చామంతి శ్రీహరి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గెలిపిస్తే.. అభివృద్ధి పథంలో నడిపిస్తా : స్వతంత్ర అభ్యర్థిగా సనపల సురేష్

విశాలాంధ్ర - ఆమదాలవలస : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఆమదాల వలస నియోజకవర్గం నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయనున్నట్టు బూర్జ మండలం గుత్తావిల్లి గ్రామా నికి చెందిన యువ నాయకుడు సనపల సురేష్ కుమార్ అన్నారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తాను తెలుగుదేశం పార్టీలో జిల్లా జనరల్ సెక్రెటరీగా పని పనిచేసేనని గుర్తు చేశారు. కొద్ది నెలల క్రితమే పదవికి పార్టీకి రాజీనామా చేసినని కష్టపడే వారికి గుర్తింపు లేదని చెప్పారు. ఏ పార్టీ అయినా కార్యకర్తల మనోభావాలు దెబ్బ తినకూడదని అన్నారు. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసేందుకు నిర్ణయించుకున్నానని ఈనెల 28 నుండి ప్రచారం ప్రారంభిస్తామని చెప్పారు. తనను గెలిపిస్తే ఆముదాలవలస నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని ప్రజలందరికీ అందు బాటులో ఉంటానని కార్యకర్తల మనోభా వాలకు ప్రాధాన్యత ఇస్తానని చెప్పుకొచ్చారు. నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడిందని రహదారులు ఎక్కడ చూసినా అధ్వానంగా తయారయ్యాయని అన్నారు.ఆమదాల వలస లో ఉన్న చక్కెర కర్మాగారం మూత పడిందని దీంతో చాలామంది ఉపాధి కోల్పోయారని రైతులు ఎంతో నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ రాజకీయా లకు ప్రజల స్వస్తి పలకాలని పిలుపుని చ్చారు. సమస్యల పరిష్కారం దిశగా ఎంత ఉత్సాహగతంతో రాజకీయాల్లోకి వచ్చినప్పటికీ కొంతమంది నాయకుల ఆలోచనల తో సమస్యలు పరిష్కారానికి అడ్డుకట్ట ఏర్పడిందని అందుకే స్వతంత్రంగా పోటీ చేసి కొత్త రాజకీయాలకు నాంది పలకాలని పోటీ చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ విలేకరుల సమావేశంలో కె. సతీష్ కుమార్ బి.దివాకర్ బాబు ఉన్నారు.

వంజరాపు రామారావు మృతి తీరని లోటు : ఎమ్మెల్యే శాంతి

విశాలాంధ్ర - హిరమండలం : ఇటీవల మండలం లోని గొట్టగ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వంజరాపు రామా రావు మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న పాతపట్నం నియోజక వర్గ శాసన సభ్యులు రెడ్డి శాంతి సోమ వారం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సాను భూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాంతి మాట్లాడుతూ రామారావు మృతి వైస్సార్సీపీ పార్టీకి తీరని లోటు అని అన్నారు. ఆయన పవిత్ర ఆత్మ కు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను అని సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులు సర్పంచ్ వంజరాపు ఆరుద్ర జ్యోతి శ్వర రావుతో పాటు గ్రామస్తులు, వైస్ ఎంపీపీ ప్రతినిధి వి.చిన్నారావు, తదితరులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

క్రియాశీల రాజకీయాలలోకి కలమట రమేష్

వీఆర్వో ఉద్యోగానికి నేడో, రేపో రాజీనామా?

విశాలాంధ్ర - కొత్తూరు : మాజీ ఎమ్మెల్యే కలమట మోహనరావు రెండో కుమారుడు, దిమిలి వీఆర్వో కలమట రమేష్ క్రియాశీల రాజకియాల్లోకి రానున్నారు. ఆయన సతీమణి, మాతల గ్రామ సర్పంచ్ కలమట సుప్రియ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉంటు న్నారు తన బార్య సుప్రియ రాజకీయాల్లో ఉంటున్నదున ప్రభుత్వ ఉద్యోగిగా ఉన్న రమేష్ అప్పుడప్పుడు ఎమ్మెల్యే రెడ్డి శాంతి గ్రామాల పర్యటన ల్లో కనిపిస్తున్నారు ఈ అభియోగాలు తోనే వీఆర్వో రమేష్ ను ఈ నెల 14 తేదీన జిల్లా రెవెన్యూ అధికారి ఉద్యోగం నుండి సస్పెండ్ చేశారు ఈ పరిణామాలు నేపథ్యం లో తన వీఆర్వో ఉద్యోగానికి రాజీనామా చేసి.? పూర్తి స్థాయి రాజకీయాల్లోకి రావల ని రమేష్ ఒక నిర్ణయానికి వచ్చినట్లు ఆయన సన్నిహిత వర్గాలు తెలిపాయి మాజీ ఎమ్మెల్యే కలమట మోహన రావు కుమారుడైన రమేష్ క్రియాశీల రాజకీయాల్లో కి వస్తే ఈ ఎన్నికలవేళ వైసీపీ అభ్యర్థిగా ఉన్న ఎమ్మెల్యే రెడ్డి శాంతికి ఉపయోగకరంగా ఉంటుంది అని వైసీపీ వర్గాలు భావిస్తున్నాయి.

పూర్వ విద్యార్థులు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - కవిటి : మండలం పరిధి ముత్యాల పేటకు చెందిన పాతిన హరిహరరావు డిల్లీలో పని చేసుకుంటూ మూత్రపిండాల వ్యాధితో మృతి చెందడంతో ఆ కుటుంబానికి కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1994-95 విద్యా సంవత్సరం లో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు సోమవారం 50 వేల రూపాయలు ఆర్థిక సాయం ను అందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గ్రూప్ ఆర్గనైజర్ కె. ఆనంద్, ముకేష్, కె.నాయడు, పి.హరికృష్ణ, ఎం.రామారావు,గ్రామ పెద్దలు పి.చంద్రశేఖర్, పి. శ్రీరాములు, అప్పలస్వామి, ఎల్.లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి వేతనదారులతో టీడీపీ సమావేశాలు

విశాలాంధ్ర - సోంపేట/కంచిలి : కంచిలి మండలం లోని పలు గ్రామాల్లో సీనియర్ టీడీపీ నేత మాదిన రామారావు ఆధ్వర్యంలో ఉపాధి వేతనదారులతో సోమవారం సమావేశమై ఎన్నికల ప్రచారం చేపట్టారు. తెలుగుదేశం ప్రభుత్వాన్ని మంచి మెజార్టీతో గెలిపించాలని కోరారు. అంపురం, పద్మతుల, జక్కర, తదితర గ్రామాల్లో గల ఉపాధి హామీ పనులు జరుగుతున్న చెరువుల వద్దకు వెళ్లి వారితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే టీడీపీని గెలిపించాలని కోరారు. సూపర్ సిక్స్‌గా పిలిచే ఆరు ప్రధాన హామీలను రామారావు వివరించారు. మహిళలకు, రైతులకు, విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన వెంటనే మంచి ప్రయో జనాలు కలుగుతాయని అన్నారు. ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలెండర్లను అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో హరిబాబు, శ్రీకాంత్, కృష్ణ, పాపయ్య, గోపాల్, చంద్రయ్య, కూర్మారావు, సిద్దు, మన్మధరావు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ జాతర ఆలయ అభివృద్ధి కమిటీ భారీ దోపిడి

- ఒక్కరోజులో లక్షల్లో ఆదాయం
- స్వచ్ఛంద సంస్థలే సేవా కార్యక్రమాలు
- దాతల సహాయంతో ఆలయ అభివృద్ధి
- జాతరలో పోలీసు బందోబస్తు పూర్తిగా విఫలం

విశాలాంధ్ర - పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటిలో పరిధిలో మార్చి నెలలో శివరాత్రి తరువాత జరిగిన అతి ప్రతిష్టాత్మకమైన జాతర ఎల్లమ్మ జాతర.ఎల్లమ్మ దేవత అంటేనే భక్తులందరికి ఎంతో నమ్మకం కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి. అంటు రోగాలు, చిన్న పిల్లల రోగాల నయంకు భక్తులు ఎంతగానో నమ్ముకొని పలాస కాశీబుగ్గ పరసర ప్రాంతాలే కాకుండా ఒరిస్సా, చత్తీస్ ఘడ్, బిలాయ్ వంటి దూర ప్రాంతాల నుండి లక్షలాది మంది ఈ యాత్రకు తండోప తండోలుగా వస్తుండడంలో జనంతో కిక్కిరిసి పోయే పరిస్థితి. ఇంతటి ప్రతిష్టాత్మక యాత్ర మున్సిపల్ కమీషనర్, చైర్మన్, 13 అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో జరగాల్సి ఉండగా, కమీషనర్, చైర్మన్ కు నామమాత్రంగా ఆలయ అభవృద్ధి కమిటీ ఆహ్వాన పత్రికలు అందించి చేతులు దులుపు కున్నారు. అయితే ఇక్కడ ఎవరికి తెలియని ట్విస్ట్ మరో రకంగా జరుగుతుంది. మున్సిపాలిటీలో 31 వార్డులు ఉండగా అందరూ కౌన్సిలర్ లకు గౌరవంగా పాస్ ఇవ్వాల్సి ఉంది. అదే విదంగా చైర్మన్ గిరిబాబు తనకు అనుకూలంగా ఉన్న వారికి పాస్ లు ఇవ్వాల్సిన ఆవశ్యకత ఉంది. వారికి పాస్ లు ఇచ్చేందుకు ఆలయ అభివృద్ధి కమిటీ కి చైర్మన్ పిఎ పలుమార్లు ఫోన్లు చేసే పరిస్థితి ఏర్పడింది. అదే విదంగా ఎల్లమ్మ దేవత విశిష్టతను ప్రతీ ఏడాది ముందు రోజే ఎల్లమ్మ జాతర విశేషాలు ప్రజలకు తెలియజేసే పాత్రికేయులకు పాస్ లు ఇవ్వడానికి అనేక సార్లుకమిటీ సభ్యులు చుట్టూ తిరగాల్సి వచ్చింది. వారు ఇచ్చిన పాస్ లు సాదారణ పాస్ లు కావడంతో పోలీసులు పాత్రికేయులు పాస్‌లు చెల్లవంటూ వెనక్కి తిప్పిన సంఘ టనలు చోటుచేసుకొంది. ఇదిలా ఉండగా లక్షలాధి రూపాయలు పెట్టి ఆశీలు పాటలు పాడిన వ్యక్తులు కొత్తగా ఫుట్ ఫాత్ దుఖాణాలకు ఆశీలు పన్ను కింద డబ్బులు వసూలు చేయాల్సి ఉంది, ఆలయ కమిటీ సభ్యులు ముందు రోజే ఎవరు ఎక్కడ దుఖాణాలకు మార్కింగ్ వేసిన వారి వద్దకు 500 నుంచి 1000 రూపాయలు వరకు భారీగా వసూలు చేయడంతో ఆశీలు వసూలు చేయడానికి వెళ్లిన వారికి వ్యాపారస్తులు ఆలయ కమిటీకి డబ్బులు చెల్లించామని దుకాణ దారులు చెప్పడంత ఆశీలు హక్కుదారులు వీరి మాటలు విని ఖంగుతన్న పరిస్థితి ఆదివారం జాతరలో జరిగినట్లు ఆరోపణలు వినిపించాయి. అలాగే ప్రతీ ఏడాది ఆలయ అభివృద్ధి కమిటీ లక్షలాధి రూపాయలు బారీగా వసూలు చేసిన దీనిపై దేవాదాయ శాఖ కాని మున్సిపాలిటీ కాని ఆడిటింగ్ చేయకపోవడంతో కమిటీ ఆడిందే ఆటగా.. పాడిందే పాటగా మారి వసూళ్లలో మిగిలిన సొమ్ము భారీగా పంచుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతీ ఏడాది జాతర కొద్ది రోజులు ముందు ఆలయానికి రంగులు వేసి అందంగా తీర్చి దిద్దడమే చేస్తుంది తప్పితే అభివృద్ధి కార్యక్రమాలు చేసిన దాఖలాలు లేవని ఆలయ దాతలు ఆరోపిస్తున్నారు. దేవత పై తమకు ఉన్న అభిమానంతో లక్షలాధి రూపాయలు ఖర్చు చేసి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, పనులు పర్యవేక్షణ కార్యక్రమాలు మాత్రమే కొంత మంది అభివృద్ధి కమిటీ పనులు చేస్తున్నట్లు వారు బహిరంగంగానే చెబుతున్నారు. ఆదివారం జరిగిన జాతరలో బారులు తీరిన భక్తులకు నీడను అందించేందుకు పూర్తి షామియానాలు, కనీసం వాటర్ ప్యాకెట్లు కూడా ఏర్పాటు చేయడంలో ఆలయ అభివృద్ధి కమిటీ పూర్తిగా విఫలమైందని భక్తులు ఆలయ కమిటీని ఉద్దేశించి వడదెబ్బతగిలిన మహిళలు తిరిగి శాపనార్థాలు ఎట్టడం అందరి కంట పడింది. ఇంతటి ప్రాతిష్టత్మక జాతర కార్యక్రమానికి మున్సిపాలిటీకి భాగస్వామ్యులను చేయకపోవడానికి కారణం ఏమిటి..? ఖర్చులు వివరాలు అడుగుతారా అనే సందేహం అందరిలో కలుగుతుంది. ఇప్పటికైనా యాత్ర వసూళ్లు, ఖర్చుపై భహిర్గతం చేసి వారి ఆలయ అభివృద్ధి కమిటీ నిజాయితీని నిరూపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

జాతరలో కనిపించిన పోలీసులు నిర్లక్ష్యం : బందోబస్తు విఫలం... లక్షలాధి మంది భక్తులు వచ్చే ఎల్లమ్మ జాతర విశిష్ఠతను ముందుగా పోలీసులు తెలుసుకోవాల్సి ఉంది. ఇంతటి బారీ జాతరకు ఆదివారం ఊకపోస్తే రాలనంత భక్తులు వచ్చారు. వారిలో ఎక్కువ శాతం మహిళలు, పురుషులు ఉండగా అందులో ఆకతాయిలు కూడా భారీగా వచ్చారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు అడుగడుగునా బందోబస్తు నిర్వహించాలి, దాని కోసం పోలీసులు మందు రోజే తమ సిబ్బందితో స్టేషన్ వద్దే ఒక రూట్ మ్యాప్ వేసి ఎవరు ఎక్కడ ఉండాలి అనే విషయాలు వివరించాలి, కాని ఇక్కడ అలా జరగలేదు. జాతర ఒక వైపు జరుగుతుండగా గుడి వెనుక భాగంలో పోలీసులు సమావేశం ఏర్పాటు చేసి అప్పటి కప్పుడు వారి విధులు వివరించడం విశేషం. అంతే కాకుండా ఫ్రీ పాస్ లు సైతం చూడకుండా అవి చెల్లవంటూ వారికి ఇంటికి పంపడానికి మాత్రమే పోలీస్‌లు పనికి వచ్చారు. వారంతా జాతరలో ఒకే చోట కనిపించారు. తప్పితే అడుగడునా పోలీసులు లేకపోవడంతో ఆకతాయిలుకు మంచి అవకాశం కలిగినట్లుయింది. ఇక ఎన్‌సిసి. సిబ్బందిని వినియోగించుకోవడంతో వీరికి అవకాశం దొరికింది కదా అని మహిళలపై వారు అసభ్యకరంగా ప్రవర్తించినట్లు పలువురు మహిళలు విలేకరుల వద్ద వాపోయారు. ఏది ఏమైనా ఏ ఏడాది జరగని విదంగా పోలీస్ బందోబస్తు పూర్తిగా విఫలం కావడంతో ఇదే మెట్టమెదటి సారి అని పలువురు గుసగుసలాడుకున్నారు.